## క్లుప్తంగా

### కాలువల నిర్మాణానికి భూమిపూజ



కాలవల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని కన్నేవలస పంచాయతీ చుట్టుగుండంలో కాలవల నిర్మాణానికి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజులు బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, నాయకులు రోణంకి మల్లయ్య, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని 13వ వార్డుకు చెందిన మీన మోహన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయనకు మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి చేతులమీదుగా ఆయన కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, వైఎస్సార్‌సీపీ నేత బుడ్డెపు త్రినాథరావు, సచివాలయ సెక్రటరీ సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ బాలకృష్ణ, వలంటీరు దేవి తదితరులు పాల్గొన్నారు.

### కండక్టర్లకు కిట్లు పంపిణీ

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్నటువంటి 122 మంది కండక్టర్లు, 38 మంది డ్రైవర్లకు 160 ఫస్ట్ ఎయిడ్ కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఉషా డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో డిపో మేనేజర్ వేదుల శ్రీనివాసరావు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పాడుగు కల్యాణ చక్రవర్తి, ఎండీ డాక్టర్ సుష్మా, మేనేజర్ తులసీదేవ్ తదితరులు పాల్గొన్నారు.

### 'గరిష్ట వేతనం అందేలా చర్యలు'

నందిగాం: ఉపాధి వేతనదారులకు గరిష్ట వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఏపీవో నాగరాజ అధ్యక్షతన ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు, ఈసీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


### 'విష జ్వరాలపై చర్యలు తీసుకోండి'

కవిటి: మండలంలోని మత్స్యకార గ్రామమైన సీహెచ్ కపాసుకుద్దిలో ప్రబలిన విష జ్వరాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ కోరారు. ఈ మేరకు రాజపురం పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ శశిధర్‌ను బుధవారం కలిసి సమస్యను ప్రస్తావించారు. ఆయనతో పాటు రాజపురం సర్పంచ్ సనపల జానకిరావు తదితరులు ఉన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బెండి గ్రామానికి చెందిన అల్లాడ మహాలక్ష్మి కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతుండడంతో, బాధితురాలి పరిస్థితిని వివరిస్తూ ఇటీవల సాక్షి పత్రికలో 'కన్నీటి కథ' శీర్షకతో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది దాతలు సాయం అందించగా, మండలానికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు బాధితురాలికి రూ.15 వేల ఆర్థిక సాయం బుధవారం అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, కార్యదర్శి గొరకల అశోక్, సభ్యులు జ్యోతి, అఖిల్, రాజేష్, వెంకటరమణ, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

### వాసుదేవుడికి విశేష అభిషేకాలు



వాసుదేవుడి నిజరూప దర్శనం

మందస: సర్వాంతర్యామి వాసుదేవుడు సర్వాలంకృతుడయ్యాడు. జన్మదిన నక్షత్రమైన మూలానక్షత్రయుత బుధవారం నిజరూపధారుడై భక్తులకు దర్శనమిచ్చాడు. వేదపండితులు స్వామిని నిజరూపునిగావించి, క్షీర, జల, మకరందాలతో అభిషేకాలు చేశారు. ప్రత్యేక అలకంరణలో స్వామిని దర్శించుకుని భక్తులు తన్మయత్వానికి గురయ్యారు.

# ప్రతి ఇంటినీ పలకరిస్తూ..!

- కొనసాగుతున్న జగనన్నే మా భవిష్యత్
- సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కంచిలి: పోలేరులో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్ తదితరులు



సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జగన్నాయకులు తదితరులు



పలాస: బంటుకొత్తూరులో...



మందస: బెల్లుపటియాలో...



కవిటి: రాజపురం-1 సచివాలయం పరిధిలో...



కవిటి: కవిటి-3 సచివాలయంలో...



టెక్కలి: కోదండరామ వీధిలో కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం: సంక్షేమాన్ని వివరిస్తున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్లా సుగుణ



టెక్కలి: గోపినాథపురం గ్రామంలో...



నందిగాం: బడగాం గ్రామంలో...



వజ్రపుకొత్తూరు: కొండపూరులో...



సోంపేటలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న నాయకులు



కంచిలి: కేసరపడ గ్రామంలో...



కంచిలి: డీజీపురం గ్రామంలో...



కంచిలి: ఎక్కల గ్రామంలో...



నందిగాం: ఆనందపురంలో కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు



నందిగాం: ఉయ్యాలపేటలో స్టిక్కర్లు అతికిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: పెద్దబడాంలో కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి సీదిరి సతీమణి సీదిరి శ్రీదేవి



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో...



టెక్కలి: ముఖలింగాపురం గ్రామంలో...



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో...



కోటబొమ్మాళి: చిట్టివలసలో...



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో...



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేటలో...

## రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: రోడ్ల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని డి.జి.పురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పోలేరు మీదుగా కొండపోలేరు గ్రామం వరకు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, సర్పంచ్ బల్ల చారుమతి, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహిస్తున్న పిరియా విజయ

## ప్రతీ గడపలో సంతోషాలు





మండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- మండపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం

కంచిలి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని మండపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ మాదిన రజని తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారు

- వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదు

ఇచ్ఛాపురం రూరల్: వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి, ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు టీడీపీ కార్యకర్తలకే మళ్లీ పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. మంగళవారం కీర్తిపురం గ్రామానికి చెందిన గిన్ని బాలరాజు ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారంటూ వారికి ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు పచ్చ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే బాలరాజుతో పాటు మరికొంత మంది టీడీపీకి చెందిన కార్యకర్తలు కావడం విశేషం. టీడీపీలో చేరికలంటూ ప్రచారం కల్పించేందుకు ఆ పార్టీ మండల నాయకుల ఎత్తుగడలను మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం చిత్తుచేశారు. ఇచ్ఛాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ మాట్లాడుతూ.. టీడీపీకి చెందిన వ్యక్తులకే పదేపదే పచ్చకండువాలు వేసి అబాసుపాలు కావడం కంటే అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్‌సీపీ తీర్థం పుచుకోవాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గస్థాయిలోని నాలుగు ఎంపీపీలు, జెడ్పీటీసీలతో పాటు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం శాసనసభ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగువవేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పిట్ట ఆనంద్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు, పిట్ట మామయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అశోక్ పక్కన ఉన్న బాలరాజు ఫొటోను సెల్‌లో చూపిస్తున్న నారాయణమ్మ



అక్టోబర్‌లో ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న గిన్ని బాలరాజు(వృత్తంలో వ్యక్తి)

### 'దివ్యాంగులకూ అవకాశం కల్పించాలి'

మందస: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ వాత్సల్య పథకంలో దివ్యాంగులను అర్హులుగా గుర్తించి, అవకాశం కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కరరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. తీవ్ర అంగవైకల్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు సైతం పిల్లలను పోషించుకోలేరని, అటువంటి వారికి ఈ పథకం వర్తింపజేయాలన్నారు. మానవతా దృక్పథంతో దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు.

### కొట్లాటపై కేసు నమోదు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో 11వ తేదీ మంగళవారం రాత్రి శివరామ లాడ్జి పక్కన జరిగిన కొట్లాటపై చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలాస మండలం శాశనాం గ్రామానికి చెందిన సీరపు విక్కీరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నారా ప్రసాదరావు, నారా వెంకటేష్‌లపై కేసు నమోదు చేశామన్నారు.

### గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని సుంకర జగన్నాథపురంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### బోర్‌వెల్ వాహనం బోల్తా



బోల్తాపడిన వాహనం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మూడో వార్డు పద్మనాభపురం గ్రామంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జి.ఎం.ఈ. కాలనీ నుంచి వెళ్తున్న ఓ బోర్‌వెల్ కంపెనీకి చెందిన వాహనం బోల్తా పడింది. మద్యం మత్తులో వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ సడన్ బ్రేకు వేయడంతో వెనుక ఉన్నటువంటి మిషనరీ కేబిన్‌పై పడిపోయింది. దీంతో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కకు బోల్తా కొట్టింది. వాహనం మధ్యలో ఇరుక్కున్న డ్రైవర్‌ను స్థానికులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు ఒడిశాకు చెందిన వాసిగా తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పక్కాగా జగనన్న గోరుముద్ద


సోంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్దను పక్కాగా అందజేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు సూచించారు. పంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం పరిశీలించారు. ఆయనతో పాటు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఇచ్ఛాపురం: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం నీలాచలం అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పాఠశాల విద్య ఎంతో కీలకమని సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని డోకులపాడు ప్రాథమిక ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం కళావతి ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ పి.మోహన్, వైస్ చైర్‌పర్సన్ సుధ, వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డి కరుణాకర్, కొయిరి ఢిల్లేశ్వరరావు తితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వేతనదారులకు ఇబ్బంది కలగకుండా సక్రమంగా నిర్వహించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బెందాళం వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం బుధవారం నిర్వహించారు. అర్హులందరికీ జాబ్ కార్డులు అందజేయాలన్నారు. రైతులకు అవసరమైన కాలువ పనులు చేపట్టడానికి ప్రయత్నించాలన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకుని పనివేళల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, ఏపీఎం ప్రమీల, టీఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మించండి

- కలెక్టర్‌కు సాయిరాజ్ వినతి

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠ్‌కర్‌ను వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను బుధవారం కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా కవిటి మండలం తీరప్రాంత గ్రామమైన పెద్ద కర్రివానిపాలెంలో రూ.47 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కంచిలి మండలంలోని జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలకు ఇసుక సమస్య నుంచి బయటపడేందుకు శాండ్ స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కవిటి మండలంలోని 8 మంది బెంతో ఒరియా విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన పథకం వచ్చేలా సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆయనతో పాటు కారంగి మోహనరావు, పిట్ట మామయ్య, ఢిల్లీరావు తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిరియా సాయిరాజ్

## సచివాలయాలపై నిరంతర పర్యవేక్షణ

- డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ



మాట్లాడుతున్న డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ

కవిటి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల పనితీరుపై మండల స్థాయి అధికారుల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని డివిజనల్ డవలప్‌మెంట్ ఆఫీసర్ అలివేలు మంగమ్మ అన్నారు. మండలంలోని జగతి సచివాలయాన్ని ఎంపీడీవోతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న పలువురు సచివాలయ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు గ్రామ సచివాలయాల లైజనింగ్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఈవోపీఆర్డీ శివాజీపాణిగ్రాహి, డీటీ పడాల రామచంద్రరావు, ఏవో ప్రసాద్, హెచ్‌వో పి.మాధవీలత, పశువైద్యశాఖాధికారి డాక్టర్ బి.శిరీష, ఏపీఎం కె.గోవింద తదితరులు పాల్గొన్నారు.